ప్రజాశక్తి
మంగళవారం 2 సెప్టెంబర్ 2025
5
అల్లూరి సీతారామరాజు

ప్రసవం కోసం పాట్లు

ప్రజాశక్తి-హుకుంపేట: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రసవ సమయంలో గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పట్టాం పంచాయతీ గంగుడి గ్రామానికి చెందిన కొర్రా పుష్పలమ్మకు రెండవ కన్పులో పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌కు సమాచారమి చ్చినప్పటికీ స్పందన రాక పోవడంతో ఆశ వర్కర్ డుంబేరి చిన్నమి, కోడలు (డుంబేరి వరహాలమ్మ) సహా కారంతో ఆటోలో రాత్రి 2గంటలకు ఉప్ప పీహెచ్‌సీకి తరలించారు.

ఆటోలో తీసుకెళుతున్న కుటుంబ సభ్యులు

మెగా డిఎస్‌సిలో ఆదివాసీ యువతకు అన్యాయంపై ..

నేడు ఐటిడిఎ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-పాడేరు టౌన్: మెగా డిఎస్‌సి-2025 లో ఆదివాసి నిరుద్యోగులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ, జిఒ-3 రిజర్వేషన్ ప్రత్యామ్నాయంపై సిఎం చంద్రబాబు హామీని నిలబెట్టుకోవాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2న మంగళవారం ఐటిడిఎ ముట్టడికి పిలుపునిచ్చింది. వైసిపి ప్రభుత్వ హాయంలో 22 ఏప్రిల్ 2020లో ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ జిఒ-3 రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అప్పటినుంచి ఆదివాసీలు జిఒ-3 రిజర్వేషన్ కాపాడాలని, ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో వినతులు, విజ్ఞప్తులు, నిరసనలు, ఆందోళనలు చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం జిఒ-3 రిజర్వేషన్ సమస్యను నాలుగేళ్ల అటకెక్కించింది. ఆదివాసీల ఆందోళనలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చూపడంతో స్థానిక ఆదివాసిలకే దక్కాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో తాము అధికారంలోకి వస్తే జిఒ-3 రిజర్వేషన్ ను పునరుద్ధరిస్తామని 2024 జనవరి 20న అరకు ఎన్నికల సభలో ప్రతిపక్షనేతగా సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కోల్పోయిన ఉద్యోగ రిజర్వేషన్ కోసం ఆందోళనలు చేస్తున్నా సిఎం చంద్రబాబు హామీ నేటికీ అమలు చేయకపోవడంపై ఆదివాసీల్లో అసంతృప్తి, ఆందోళన నెలకొంది. జిఒ-3 రిజర్వేషన్ కు ప్రత్యామ్నాయం చూపకుండానే ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌లో ఆదివాసి యువతకు దక్కాల్సిన ఉద్యోగాలు కోల్పోవడంతో తీవ్ర ఆవేదన చెందారు. నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం జిఒ-3 రిజర్వేషన్ కి సంబంధించి ప్రత్యామ్నాయం చూపడంలో, ఆదివాసీల ఉద్యోగ అవకాశాలు కాపాడే రిజర్వేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంలో జాప్యంతో నిరసనగా ఐటిడిఎ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఐటిడిఎ ముట్టడి విజయవంతం చేయడానికి ఆదివాసి నిరుద్యోగ సంఘం నాయకులు సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వాలు ఆదివాసీల ఉద్యోగ రిజర్వేషన్ పై నిర్లక్ష్యం చేస్తోందని, అందరం కలిసి పోరాటం చేసి తమ నిరసనను తెలపాలని కోరారు. ఆదివాసీ యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పి4పై ప్రత్యేకంగా దృష్టి సారించాలి

-పిజిఆర్ఎస్ వినతులుపై సమీక్షలు చేయాలి -జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు : పి 4 నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. పి4, ఇపిటిఎస్ అప్లోడింగ్ నిర్వహణ పై సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నేటికీ నమోదైన పిజిఆర్ఎస్, పి4, ఇపిటిఎస్ అప్లోడింగ్ వివరాలపై మండలాల వారీగా ఆరా తీశారు. కలెక్టర్ మాట్లాడుతూ, గ్రీవెన్స్ ఫిర్యాదులపై అర్జీదారుడు సమస్య పరిష్కారంలో సంతృప్తి చెందకపోయినా సమస్య కొత్తదిగానే రీ ఓపెన్ జరుగుతుందన్నారు. కనుక అత్యంత ప్రాధాన్యత తో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ నిర్వహణ, అమలుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ధరఖాస్తు దారులతో మాట్లాడి వారు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు పూర్తి భాధ్యత వహించి సరైన ఎండార్స్ మెంట్ ఇవ్వాలన్నారు. వర్క్ షాప్లు నిర్వహించి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. పిజిఆర్ఎస్ అమలులో ప్రగతి సాదించాలంటే సంబంధిత అధికారుల పర్యవేక్షణ తప్పనిసరన్నారు. అధికారులు అర్జీదారునికి ఇచ్చే ఎండార్స్మెంట్‌లో జిల్లా స్థాయి అధికారి మాత్రమే సంతకం చేసి, వారితో ఫోన్ చేసి మాట్లాడి సమస్య పరిష్కారంలో చూపిన చొరవ వివరించాలని సూచించారు. ఐటిడిఎ పరిధిలో ఉన్న పిజిఆర్ఎస్ అమలుపై సమీక్షలు చేపట్టాలన్నారు. జిల్లాలో నేటికీ 352 సచివాలయాలకు గాను 329 సచివాలయాలలో పి 4 కింద దత్తత చేసుకోవడం జరిగిందన్నారు. మండలం స్థాయిలో మండలం ప్రత్యేక అధికారి పూర్తి భాద్యతలు వహించాలన్నారు. మండలం ప్రత్యేక అధికారి మండలం అధికారులు అందరితో ముఖ్యంగా ఎంపిడిఓ, తహసీల్దార్, మండల ఎడ్యుకేషన్ అధికారులు, వ్యవసాయ అధికారులతో సమావేశాలు నిర్వహించాలాన్నారు. రానున్న వారం రోజుల్లో పి4 దత్తతలో మంచి పురోగతి సాధించాలని కోరారు.ఇపిటిఎస్ అప్లోడింగ్ వేగవంతం చేయాలని, కార్యాలయానికి సంబంధించిన జిఓలు, మెమోలు, సర్క్యులర్ లు, ప్రొసీడింగ్స్, వంటి డాక్యుమెంట్లు అన్ని సకాలంలో ఇపిటిఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. మండల కేంద్రంలో అప్లోడ్ చేయడానికి సచివాలయ సిబ్బందిని వినియోగించు కోవాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కె. సింహాచలం, అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా 4 ప్రత్యేక అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్, ఇంచార్జ్ డిఆర్ఓ ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కోట ప్రసాద్, డిఆర్డిఎ పిడి వి.మురళీ, డ్వామా పిడి విద్యాసాగర్, ముఖ్య ప్రణాళికాధికారి పి.వి.ఎల్.ప్రసాద్, ఈఈ బాల సుందర బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్

మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి-పాడేరు టౌన్: మాతా శిశు మరణాల నివారణపై దృష్టి సారించాలని, నాణ్యత కలిగిన పౌష్టిక ఆహారాన్ని సకాలంలో సరఫరా చేసి పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐటిడిఎ ఇన్చార్జి పిఒ, జెసి ఎంజె అభిషేక్ గౌడ సూచించారు. సోమవారం ఐటిడిఎలోని పిఒ చాంబర్ లో మహిళాబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా ఎస్ఎన్ పి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీలకు అందజేస్తున్న ఆహార నిల్వలపై ఆరా తీశారు. పౌష్టిక ఆహారాన్ని సకాలంలో అంగన్వాడి కేంద్రాలకు సరఫరాపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా నాణ్యత కలిగిన వస్తువులను సకాలంలో సరఫరా చేయాలన్నారు. మాతృ, శిశు మరణాల నివారణపై తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ, మహిళాబివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. మెడికల్, ఐసిడిఎస్ సిబ్బంది సంయుక్తంగా గ్రామ ఆరోగ్య పోషకాహార దినం (విహెచ్ఎన్ డి) నిర్వహించాలన్నారు. జిల్లాలో గల 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మినీ ఎన్ఆర్సిలు ఏర్పాటు చేయాల్సిందిగా డిఎంహెచ్ఒకు సూచించారు. ఇకపై ప్రతినెల జిల్లా ఎస్ఎన్ పి కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఒ విశ్వేశ్వరరావు నాయుడు, ఐసిడిఎస్ పిఒ ఝాన్సీ రామ్ పడాల్, పౌరసరఫరాల ఉప తహసిల్దార్, ఆంధ్రప్రదేశ్ డైరీ మేనేజర్, ఎగ్స్, న్యూట్రికిట్స్, మిల్క్ సరఫరా గుత్తేదారులు, సిడిపిఒలు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో సంస్కరణలు

-టిడిపి ఇన్‌చార్జి దొన్ను దొర

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: ఆంధ్రప్రదేశ్‌లో పాలన సంస్కరణలకు ఆధ్యుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాస గృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి నేటికీ 30 ఏళ్ల పూర్తయిందని,ఈ సందర్భంగా మూడు దశాబ్దాల కాలంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చారని నేడు దాన్ని పి 4గా అమలు చేస్తున్నారన్నారు.మహిళలకు దీపం పథకం అమలు చేసిన తొలి వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు.ప్రతి గ్రామ గ్రామాన రహదారుల నిర్మాణానికి చంద్రన్న శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ కి ప్రాధాన్యమిస్తూ హైటెక్ సిటీ నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. అన్నా క్యాంటీన్లను తీసుకొచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు లోకోయి మహాదేవ్, కిల్లో ఆనంద్ రావు, బొంజు బాబు, కొండయ్య, మాజీ అధ్యక్షుడు శెట్టి బాబురావు, కోపరేట్ చైర్మన్ పాంగి సుబ్బారావు, సర్పంచ్ పెట్టెలి దాసు బాబు,ప్రధాన కార్యదర్శి పాంగి రాజు, మాజీ సర్పంచ్ కొర్ర ఓనాది, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోండా వినోద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దొన్నుదొర

రాములును సన్మానిస్తున్న ఎపిఒ, తదితరులు

పిఆర్ఒ రాములు సేవలు ఆదర్శం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఐటిడిఎ ప్రత్యేక ప్రచార విభాగం సహాయ ప్రాజెక్టు అధికారిగా పదవీ విరమణ చేసిన పి.రాములు సేవలు ఆదర్శనీయమని ఐటిడిఎ ఎపిఒ ఎం.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఐటిడిఎ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన రాములుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎపిఒ మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలో సుదీర్ఘకాలం సేవలు అందించారన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అనేక సార్లు ఉత్తమ అధికారిగా అవార్డులను స్వీకరించారని చెప్పారు. ఐటిడిఎ పరిపాలన అధికారి ఎం.హేమలత మాట్లాడుతూ సమాచార శాఖలో ఉద్యోగమైన ఐటిడిఎలో మమేకమై సేవలందించారన్నారు. ఐటిడిఎ ఉద్యోగులు శాలువాలు కప్పి రాములు సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ ఒ కెబిఎం సింగ్, ఐటిడిఎ మేనేజర్ పరంజ్యోతి, సమాచార శాఖ జూనియర్ అసిస్టెంట్ సంధ్యారాణి, ఐటిడిఎ ఉద్యోగులు పరదేశినాయుడు, పాత్రుడు, దుర్గారావు, మాధవి ఆర్ ఒఎఫ్ఆర్ ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపిపి మృతి

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: మండలంలో మాజీ వైస్ ఎంపీపీ శెట్టి గోపన్న (70)సోమవారం మృతి చెందారు. సోమవారం ఉదయం ఆయన స్వగ్రామమైన బల్లుగూడ నివాస గృహంలో గుండెపోటు రావడంతో హుటాహుటిన వారి కుటుంబీకులు అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఆయన మృతికి స్థానిక వైసీపీ, కాంగ్రెస్ నాయకులు పలువురు సంతాపాన్ని ప్రకటించారు. ఆయన మృతి గిరిజనులకు తీరని లోటు అని పలు పార్టీల నాయకులు విచారం వ్యక్తం చేశారు.

వీడని వరద భయం

వరద గోదావరి స్వల్పంగా తగ్గినా దాని ప్రభావం మాత్రం ఇంకా తగ్గలేదు. ముంపు బాధితులకు ఇంకా భయం వీడడం లేదు. నివురు గప్పిన నిప్పులా ఏ క్షణాన మళ్లీ వర్షం కురుస్తుందో..మళ్లీ వరద విరుచుకు పడుతుందో అని ఆందోళన చెందుతున్నారు. తాత్కాలికంగా గుట్టలపై వేసుకున్న గుడిసెల్లో చిమ్మచీకట్లో గడుపుతున్నారు. కొంతమంది బోట్లలోనే తమ ఇళ్లు చూసుకునేందుకు వెళుతున్నారు.

బోటులో రాకపోకలు సాగిస్తున్న ఒడ్డుగూడెం వాసులు

- రహదారులపై ఇంకా తొలగని నీరు
- నిత్యావసరాలు, కొవ్వొత్తులు అందలేదని బాధితుల ఆవేదన
- తగ్గని సోకిలేరు ఉధృతి
- ఆంధ్రా ఒడిశా రహదారిపై నిలిచిన రాకపోకలు

ఎటపాక: పొలాల్లో తగ్గని వరద నీరు

ప్రజాశక్తి-విఆర్‌పురం:

మండలంలోని గోదావరి శబరి తగ్గుముఖం పట్టినా రహదారులపై నీరు పూర్తిగా తగ్గకపోవడంతో తమ ఇళ్లలోకి వెళ్లేందుకు ఇంకా రహదారులపై వరద ఇంకా తగ్గలేదని ఇళ్లు విడిచిపెట్టి ఐదు రోజులు అవుతోందని ఇళ్లు ఎలా ఉన్నాయో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదిహేను రోజులుగా రాకపోకలు నిలిచిపోవడంతో పనులు లేక ఇబ్బందులు పడుతున్నామని నిత్యావసర సరుకులు, మంచినీరు, కిరోసిన్, కొవ్వొత్తులు ఇవ్వలేదని వాపోతున్నారు. ఆదివారం సాయంత్రం 10 గంటల భద్రాచలం వద్ద 47.90.నుండి తగ్గుముఖం పట్టిన శబరి గోదావరి సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు భద్రాచలం వద్ద 44.50 అడుగులకి చేరింది. ముంపు బాధితులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు త్యాగం చేస్తున్న తమ సమస్య పరిష్కారం కావట్లేదు అని కనీసం మా బాధలు చెప్పుకోవడానికి ఎమ్మెల్యే కూడా రావడం లేదని మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావట్లేదని తక్షణమే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి ఇక్కడ నుండి తరలించాలని వరద బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఆస్పత్రులకు మండల కేంద్రానికి పడవలపై వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు.

చింతూరు: శబరి, గోదావరి నదుల నీటిమట్టాలు సోమవారం స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. గోదావరి నీటిమట్టం 44.50 అడుగులకు చేరింది. చింతూరు వద్ద శబరి నది నీటిమట్టం 39.80 మీటర్లకు చేరి ఒక రెండు పాయింట్లు మాత్రం తగ్గింది. సోకులేరు వాగు ఉధతి మాత్రం తగ్గక పోవడంతో ఇంకా చింతూరు విఆర్‌పురం మండలాలకు రహదారి ఏర్పడలేదు. ఆంధ్రా, ఒడిశా రహదారి 326పై ఇంకా వరద నీరుఉండటంతో రెండు రాష్ట్రాలకు రహదారి సౌకర్యం ఆటంకంగా మారింది. మంగళవారం నాటికి వరద చాలావరకూ తగ్గే అవకాశం ఉందని సిడబ్ల్యూ సి అధికారులు వెల్లడించారు.

నిత్యావసరాలు పంపిణీ

మండలంలోని శ్రీరామగిరి పంచాయితీ శ్రీరామగిరి గ్రామం పది రోజులుగా జలదిగ్బంధంలో ఉంది. స్థానిక సర్పంచ్, సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్‌కుమార్ అధికారులతో మాట్లాడి సోమవారం బాధితులకు తహశీల్దార్ సరస్వతి, విఆర్‌పురం ఎస్ఐ సంతోష్‌కుమార్ చేతుల మీదగా బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఒ సోడే రామకృష్ణ, ఉపసర్పంచ్ దుర్గారావు, సిపిఎం మండల నాయకులు పోడియం శ్రీరామమూర్తి, గుండెపూడి లక్ష్మణరావు, కమ్మసిచ్చు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు అందిస్తున్న పులిసంతోష్‌కుమార్

కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

ఎటపాక: గోదావరి కాస్త శాంతించినా ముంపు పూర్తిగా వీడలేదు. సోమవారం సాయంత్రానికి భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం 44 అడుగులకు వద్ద ప్రవహిస్తోంది.

దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. రహదారుల మీద వరద నీరు తగ్గడంతో రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. అల్పపీడన ప్రభావంతో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో మరోసారి వరద తప్పదని ముంపు గ్రామాల ప్రజల ఆందోళన చెందుతున్నారు. సెప్టెంబర్ ప్రారంభమైన ఇంకా వ్యవసాయ సీజన్ ప్రారంభం కాకపోవడంతో , పంటలు వేయాలంటే మరో 15 రోజులు ఆలస్యం కావడంతో రైతుల ఆవేదన చెందుతున్నారు.

రిజర్వాయర్‌లో పడి విద్యార్థి మృతి

- సమగ్ర విచారణ జరిపి వారంలోగా నివేదిక ఇవ్వాలి
- గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కు ఆదేశం

ప్రజాశక్తి-రంపచోడవరం : మండలంలోని సిరిగిందలపాడు రిజర్వాయర్ వద్ద గుర్తు తెలియని మృత దేహం ఉందని సోమవారం గ్రామస్తులు గుర్తించారు. వెంటనే రంపచోడవరం పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న రంపచోడవరం సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకటరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. మృతి చెందిన బాలుడు విండెల వివేకానందరెడ్డి (14) గా గుర్తించారు. మృతదేహాన్ని గుర్తించేందుకు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు మృతదేహాన్ని పరిశీలించి తమ కుమారునిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంపచోడవరంలోని స్థానిక గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వివేకానందరెడ్డి శనివారం పాఠశాల నుండి బయటికి వెళ్ళాడని మరో ఆరుగురితో కలిసి స్నానానికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు కాలువలో కొట్టుకుపోయాడని సోమవారం సిరిగిందలపాడు రిజర్వాయర్ వద్ద మృతదేహం కనిపించిందని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బాలుడు మతిపై సమగ్ర విచారణ జరపాలి

వివేకానందరెడ్డి అనుమానాస్పద మృతిపై మెజిస్ట్రేట్ విచారణ జరిపించాలని తండ్రి సత్యనారాయణరెడ్డి రంపచోడవరం ఐటిడిఎ పిఒ సింహాచలం, గిరిజన సంక్షేమశాఖ అధికారులను ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్‌ను డిమాండ్ చేశారు.

విషయం తెలుసుకున్న అఖిలభారత రైతుకులసంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తల్లాల లచ్చిరెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లాల అనసూయ, హ్యూమన్‌రైట్స్ వాచ్ రాష్ట్ర చైర్మన్ అక్కిస బాలు మాట్లాడుతూ జిటిడబ్ల్యూ ఏహెచ్ఎస్ హెచ్ఎం, హాస్టల్ వెల్ఫేర్ అధికారి నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి చెందాడని విచారణ సమగ్రంగా నిర్వహించి ఇలాంటివి పునరావృతం కాకుండా బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వారం రోజుల్లో నివేదిక అందించాలి

విద్యార్థి వివేకానందరెడ్డి మృతిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక అందించాలని గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్‌ను ఆదేశించడం జరిగిందని రంపచోడవరం ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం తెలిపారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ ఈ విషయమై ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఎటువంటి సమాచారం ఉన్నతాధికారులకు ఇవ్వలేదన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు హెచ్ఎం రాజబాబు, వార్డెన్ కుంజం వెంకన్నదొర, సెకండ్ గ్రేట్ టీచర్ గరుజుల ధరణిధర్, సిఆర్‌టిలు యం.సత్యనారాయణ, లోత చంటిబాబు, సిఆర్టి ఫిజికల్ డైరెక్టర్ కె.ప్రసాదరావుదొరను సస్పెండ్ చేస్తున్నట్టు పిఒ తెలిపారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

24 నుంచి బాల్యవివాహాలపై అవగాహన



మాట్లాడుతున్న మురళిగంగాధర్‌రావు

ప్రజాశక్తి-రంపచోడవరం: రాజమండ్రి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 24 నుంచి 30వ తేదీ వరకూ బాల్యవివాహాలపై మండలంలోని పలు పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జెఎఫ్‌సి మెజిస్ట్రేట్, చైర్మన్ ఎం. మురళిగంగాధర్‌రావు తెలిపారు. దీనిలో భాగంగా రంపచోడవరంలోని హైస్కూల్‌లో బాల్యవివాహాలు, ఎర్లీ ప్రెగ్నెన్సీ అండ్ ఇల్ఎఫెక్ట్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. రంపచోడవరం బార్ ప్రెసిడెంట్ ప్యానల్ అడ్వకేట్ భగవాన్ విద్యార్థినులకు వివిధ చట్టాలపై అవగాహన కలుగచేశారు. శిశుసంరక్షణ శాఖాధికారి ఉమ, ఏరియా హాస్పిటల్ రంపచోడవరం గైనకాలజిస్ట్ డాక్టర్ మోమీనాషాజద్ అవగాహన కల్పించారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు లీటర్ల సారా పట్టివేత



అరెస్టు చేసిన వ్యక్తి

ప్రజాశక్తి-గంగవరం: గంగవరం పోలీసులు ఎల్లాపురం ప్రాంతానికి చెందిన వ్యక్తిని 5 లీటర్లు సారాతో పట్టుకున్నట్టు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. రంపచోడవరం జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపరచగా, కోర్టు 15 రోజుల రిమాండ్ విధించిందని అనంతరం అతనిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. గంగవరంలో డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

'నిధుల లేమితో ఐటిడిఎలు నిర్వీర్యం'

కుంటుపడుతోన్న గిరిజనాభివృద్ధి

ప్రజాశక్తి-చింతపల్లి: గిరిజనులకు పెద్దదిక్కుగా ఉన్న ఐటిడిఎలు నిధుల లేమితో నిర్వీర్యమౌతున్నాయని వైసిపి గిరిజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కొరత కారణంగా గిరిజనాభివృద్ధి కుంటుపడుతోందన్నారు. ఐటిడిఎల ద్వారా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు ప్రజాసమస్యలను పరిష్కరించాల్సిన పరిస్థితులు ఇపుడు కానరావడం లేదన్నారు. ఏజెన్సీలోని విద్య, ఉద్యోగాల్లో శతశాతం గిరిజనులకే ప్రాధాన్యత కల్పించాల్సిన పరిస్థితుల నుంచి ఇపుడు ఆరుశాతం రిజర్వేషన్లతో ఏజెన్సీలోని గిరిజనులకు అన్యాయం జరుగుతోందన్నారు. ఐటిడిఎ పిఒ పోస్టులు ఖాళీ లేకుండా చర్యలు చేపట్టి, ఆర్థికపరిపుష్టి చేకూర్చడం ద్వారా గిరిజనాభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సుధాకర్ డిమాండ్ చేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

డ్రగ్స్ అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి. -చింతపల్లి: జీవితాలను, భవిష్యత్‌ను నాశనం చేసే డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చింతపల్లి సిఐ డి.నాగార్జున, ఎపిటిడబ్ల్యు రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ కె.రామేశ్వరం పిలుపునిచ్చారు. సోమవారం చింతపల్లిలోని కాలేజీలో ఐజి ఆకే రవికృష్ణ, ఈగల్ ఎస్‌పి కె.నగేష్‌బాబు ఆదేశాలలో చింతపల్లి ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, గంజాయి సాగు, రవాణా, అమ్మకాలు, కలిగి ఉండడం చట్ట ప్రకారం నేరమని, కఠిన శిక్షలకు దారి తీస్తుందన్నారు. గంజాయి సంబంధిత సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు అందించి సహరించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా విద్యార్థులతో డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈగల్ టీమ్ సిబ్బంది, సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్మన్, డైరెక్టర్లు

పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: మండలంలో గుంటసీమ పిఎసిఎస్ బ్యాంక్ నూతన చైర్మన్ గా పాంగి సుబ్బారావు తో పాటు డైరెక్టర్లుగా జి.గంగాధర్, టీ కేశవరావులను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ బ్యాంక్ కార్యాలయంలో విజయనగరం ఆర్టిసి రీజినల్ జోనల్ చైర్మన్ ఎస్ దొన్నుదొర ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పార్టీ అభివృద్ధికి పనిచేయాలని కోరారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ డైరెక్టర్లు రైతులకు సకాలంలో రుణాలు అందించి వారి అభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కే ఆనంద్, ఆ పార్టీ నాయకులు టి సుబ్బారావు, ఎం స్వామి, ఎం సింహాద్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీ ఎగ్జిబిషన్‌లో...

అల్లూరి ఏజెన్సీ సేంద్రీయ ఉత్పత్తులు

-ప్రత్యేక ఆకర్షణగా 'మా తోట' ఎఫ్‌పిఒ స్టాల్
-అరకు కాఫీ, ఇతర ఉత్పత్తులపై విస్తృత ప్రచారం

సేంద్రీయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న సందర్శకులు

ప్రజాశక్తి- చింతపల్లి: దేశ రాజధాని ఢిల్లీలోని ఇండియన్ ఎక్స్‌పో మార్ట్ సెంటర్‌లో జరుగుతున్న సేంద్రియ ఆహార పదార్థాలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన (బియోపెక్ ఎగ్జిబిషన్)లో చింతపల్లి మండలానికి చెందిన మా తోట ఎఫ్‌పిఒ స్టాల్ ఆకట్టుకుంది. మా తోట ఎఫ్‌పిఓ ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆపెడ్ చైర్మన్ అభిషేక్ దేవ్ సందర్శించి ప్రశంసలు అందించారు.గతనెల 30 నుంచి సోమవారం వరకుర మూడురోజులపాటు జరిగిన ప్రదర్శనలో దేశ విదేశాల వ్యాపార సంస్థలు, అనుబంధ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సేంద్రియ పద్ధతుల్లో పండించే రైతులు, వ్యవసాయ ఉత్పత్తిదారులు, సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. మాతోట ఎఫ్‌పిఒ స్టాల్‌లో అరకు కాఫీ, మిరియాలు, పసుపు వంటి స్థానిక పంటలను ప్రదర్శించారు. అల్లూరి ఏజెన్సీలో పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించేందుకు, ఇతర ప్రాంత వాసులకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించేందుకు ఈ స్టాల్ దోహదపడుతుందని మాతోట ఎఫ్‌పిఒ సిఇఒ చిన్నారావు తెలిపారు. ప్రత్యేకంగా అరకు కాఫీ గురించి సందర్శకులకు వివరించారు. అల్లూరి ఏజెన్సీ ప్రాంత ఉత్పత్తులకు దేశ విదేశాల నుండి మంచి డిమాండ్ వస్తోందన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర కాశ్మీర్ ఎఫ్‌పిఒ గంటన్నరదొం,' ప్రొడ్యూసర్ కంపెనీ సిఇఒలు బాపిన లోవరాజు, మామిడి లోవరాజు పాల్గొన్నారు.

పింఛన్లతో ఆర్థిక భరోసా

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: ప్రజలకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర అన్నారు. అరమ పంచాయతీ పరిడి గ్రామంలో ఆ పార్టీ శ్రేణులతో ఇంటింటికెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు ఎన్టీఆర్ భరోసా పింఛను వృద్ధులు, వితంతవులు, దివ్యాంగులకు ఆసరగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంలో గిరిజన ప్రజానికం భాగస్వాములు కావాలన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరావు, మాజీ అధ్యక్షుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి రవి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు లావణ్య, నాయకులు భాస్కరరావు, గంగాధర్, బీమరాజు, సుబ్బారావు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలో నాన్ షెడ్యూల్ జీనాబాడు పంచాయతీ గ్రామంలో మండల అధ్యక్షులు అంటిపర్తి బుజ్జి బాబు అధ్వర్యంలో మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు. రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం గాలికి వదిలేసి పరిపాలన చేశారనిన్నారు.

పింఛన్లు ఇస్తున్న దొన్నుదొర

భవిష్యత్తులో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూనిట్ ఇన్చార్జిలు బి.లక్ష్మణరావు, సుందరరావు, వైస్ సర్పంచ్ గాలి. నరసింహమూర్తి, టీడీపీ నాయకులు వీరమల్లు, శివ, మాజీ ఎంపీటీసీ. దేముడు, చిరంజీవి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మయ్య, రవికుమార్

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఆర్మ నాయక్ లక్ష్మయ్య, పాత్రో రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అరకులోయ మండల కేంద్రంలోని ఆదివాసి గిరిజన సంఘం భవనంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల్లో ఆదివారం నూతన కమిటీ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగింది. ఉపాధ్యక్షులుగా జన్ని సుబ్బారావు, కోరుకొండ మల్లేష్, సహాయ కార్యదర్శులుగా సిరగం బొంజు బాబు, సాగర ప్రభుదాస్, కోశాధికారిగా బి.భవాని శంకర్, కార్యవర్గ సభ్యులుగా బురిడీ నరసింహారావు, కూడా బుద్ధు, జర్నీ అప్పలస్వామి మరో ఐదుగురు సభ్యులతో జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై భవిష్యత్తులో పోరాటం చేస్తామన్నారు.

నేరాలు ఘోరాలు

నదిలో మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : వరాహనది దాటుతూ ఒక వ్యక్తి మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ విభూషణరావు తెలిపారు. సోమవారం విలేకరులకు తెలిపిన వివరాలివి. ఆదివారం ఉదయం లింగరాజుపాలెం గ్రామానికి చెందిన కోడిబోయిన సత్తిబాబు(46) వ్యవసాయ పనుల నిమిత్తం వరాహనది దాటి వామ్మవరం గ్రామానికి వెళ్లాడు. సోమవారం ఉదయం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో తనిఖీ చేయగా పది గంటలకు మృతదేహం లభ్యమైంది. ఆదివారం సాయంత్రం ఇంటికి తిరిగొచ్చే సమయంలో నదిదాటుతూ కొట్టుకుపోయి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టానికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విభూషణరావు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామ పెద్దలు

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: మండలంలోని లోతేరు పంచాయితీ కిక్కిటిగూడ గ్రామానికీ చెందిన తాంగుల నాగేశ్వరరావు (వార్డు సభ్యుడు)అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ట్రైబల్ డిజెబుల్ హెల్ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ట్రైబల్ డిజెబుల్ హెల్ఫర్ సొసైటీ అధ్యక్షుడు బిబి ధర్మయ్య గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

విత్తనాలు ఇస్తున్న అధికారులు, నేతలు

రాజ్‌మా విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు : మండల కేంద్రంలోని మండల అభివృద్ధి శాఖ కార్యాలయం వద్ద సోమవారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారి జి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తి, మండల వైస్ ఎంపీపీ1 పాటు బోయి సత్యనారాయణ లు రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా,బ రాజ్మా విత్తనాలను 90 శాతం సబ్సిడీతో అందజేస్తామన్నారు. రాజ్మా విత్తనాలకు రైతులు తమ ఆధార్, పట్టా జిరాక్స్ లు తమ వ్యవసాయ సహాయకులకు ఇచ్చి నమోదు చేసుకుని విత్తనాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుజనకోట ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు పద్మారావు, సిపిఎం నాయకులు ఎంఎం శ్రీను, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి జాహ్నవి

క్రీడలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : జిల్లాలో క్రీడలను ప్రోత్సహించి, మంచి క్రీడాకారులను తయారు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరన్స్ హాల్‌లో జిల్లా స్థాయి క్రీడాభివృద్ధి సమావేశానికి అధ్యక్షత వహించిన జెసి మాట్లాడుతూ ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లభిస్తే అద్భుతంగా రాణిస్తారన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. యువత చెడు వ్యాసనాలకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా క్రీడల వైపు మొగ్గు చూపే విధంగా జిల్లాలో 24 మండల కేంద్రాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చెయ్యాలని కమిటీ సభ్యులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పికెల్‌బాల్ కోర్టు ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి నివేదించాలని ఎపి విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ డిఇఇ ప్రసాద్‌ను ఆదేశించారు. నర్సీపట్నం, అనకాపల్లి మున్సిపాలిటీ పరిధిలో భూమిని సేకరించి ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని ఆయా మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలోని గుర్తించిన 16 మండల కేంద్రాలకు గాను 12 మండలాల్లో 25 సెంట్లు చొప్పున స్థలాన్ని సేకరించామని వీటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాలీబాల్, కబాడీ, బ్యాడ్మెంటన్, ఖో-ఖో కోర్టులు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని జెడ్పి సిఇఒను నారాయణ మూర్తి ని ఆదేశించారు. యలమంచిలి, నర్సీపట్నం అనకాపల్లి మున్సిపాలిటీ పరిధిలో బాడ్మింటన్ కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని కమిషనర్లను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఒ వై.సత్యనారాయణ రావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎల్ వెంకట రమణ, డిపిఒ . సందీప్, డిఇఒ జి. అప్పారావు నాయుడు, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి మంజులవాణి, డ్వామా పీడీ పూర్ణిమా దేవి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ : వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కూనవరం : మండలంలో భగవాన్‌పురం ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వెళ్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయని ఎస్ఐ లతాశ్రీ తెలిపారు. క్షతగాత్రుల్లో రేగులపాడుకి చెందిన తిమ్మా నాగిరెడ్డి, కూటురు గ్రామానికి చెందిన పాయం అరవింద్, పాయం వివేక్ ఉన్నారు. వీరిలో తిమ్మా నాగిరెడ్డి మృతి చెందాడని ఎస్ఐ లతాశ్రీ తెలిపారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేక పంచాయతీ ప్రకటించాలి

ప్రజాశక్తి-రంపచోడవరం: ప్రత్యేక పంచాయితి ఏర్పాటు చేయాలని వైసిపి ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటిడిఎ సమావేశ భవనంలో పిఒకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. వేములకొండ పంచాయితి సోకులుగూడెం, దెబ్బవలస గ్రామాలకు చెందినవారు కాకినాడ మీదుగా వేములకొండ వెళ్లాలంటే సుమారు 40 కిలోమీటర్లు అవుతుందని దీని కారణంగా ఈ గ్రామాలకు ప్రత్యేక పంచాయతీని ఇవ్వాలని కొద్దిరోజులుగా వారు కోరుతున్నారు. సోమవారం పలువురు గ్రామస్తులు పిఒకు ఈ మేరకు వినతిపత్రం అందించారు.

పిఒకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

డ్రగ్స్‌కు బానిస అవ్వొద్దు

ప్రజాశక్తి-జికెవీధి: యువత డ్రగ్స్‌కు బానిస అవ్వొద్దని హెచ్ఎం సునీత సూచించారు. మండలంలోని రింతాడ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు సోమవారం ప్రధాన రహదారిపై యువత గంజాయి,మద్యపానం, ధూమపానం వంటి చెడు వ్యసనాలకు బానిస కాకూడదని అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వార్డెన్ గంగభవాని, సన్యాసిరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

విఆర్‌పురం: పింఛన్ ఇచ్చేందుకు బోటుపై వెళ్తున్న అధికారులు

మారేడుమిల్లి : పింఛన్ అందిస్తున్న కూటమి నాయకులు

ప్రజాశక్తి-మారేడుమిల్లి: మారేడుమిల్లి మండలం పుల్లంగి గ్రామపంచాయితిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి ఆదేశాల మేరకు పుల్లంగి సర్పంచ్ జార్జిబాబు ఆధ్వర్యంలో సోమవారం పింఛన్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సునీల్‌పాల్, టిడిపి కార్యకర్త జ్ఞానసుందర రత్నరాజు, వార్డ్‌మెంబర్ సోమమ్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. మారేడుమిల్లిలో కూటమి నాయకులు లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. కార్యక్రమంలో టిడిపి మారేడుమిల్లి మండల అధ్యక్షులు గురుకుశేష్‌కుమార్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, మండల ఉపాధ్యక్షులు కర్రిసన్యాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాగైనా.. వరదైనా పింఛన్..టంచన్..

విఆర్‌పురం: మండలంలో వరదల కారణంగా సుమారు 50 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు నాటుపడవలపై రాకపోకలు కొనసాగిస్తున్నారు. సోమవారం పింఛన్ అందించేందుకు తహాశీల్దార్ సరస్వతి ఎంపిడిఒ ఇమ్మాన్యుయేలు పడవపై ప్రయాణం చేసి అన్ని గ్రామాల్లో ఉన్న పింఛన్‌దారులకు పింఛన్లు అందించారు. విఆర్‌పురం ఎస్సై సంతోష్‌కుమార్ సిబ్బంది విఆర్‌ఒలు సచివాలయం సెక్రటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలో మాజీ ఎంపిపి డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో ఇంటింటికి పింఛన్లు లబ్ధిదారులకు అందించారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ అర్హులందరికీ ప్రతినెలా 1వ తేదీన క్రమం తప్పకుండా పింఛన్లు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కొమ్మన చిన్నారావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం : పింఛన్లు అందిస్తున్న నాయకులు

జికెవీధి: పింఛన్లు అందిస్తున్న టిడిపి నాయకులు

పింఛన్లు తొలగించారనే ప్రచారం అవాస్తవం

జికెవీధి : వద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను పర్సంటేజ్ తక్కువ ఉన్న పింఛన్‌దారులకు పింఛన్ తొలగించారని వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని మండలంలో ఏ ఒక్కరికీ పింఛను తొలగించ లేదని టిడిపి మండల, పంచాయతీ నాయకులు తెలిపారు. సోమవారం అర్హులందరికీ పింఛన్లు అందించారు. కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-రంపచోడవరం : ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించి దరఖాస్తులు వ్యక్తిగతానికి సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరిం చి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాలు అన్వేషించి సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశ భవనంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం, రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, ఐటిడిఎ ఎపిఒ జనరల్ డిఎన్వి రమణ నిర్వహించారు. పిఒ సింహాచలం మాట్లాడుతూ ఈ వారం సుమారు 64 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

పనసలపాలెంలో మెడికల్‌క్యాంపు నిర్వహించాలి

ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఐటిడిఎ గ్రీవెన్స్ నందు పనసలపాలెం గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లిరెడ్డి, జిల్లా నాయకులు సాదల విద్యా సాగర్‌రెడ్డి వినతిపత్రం అందించారు. గ్రీవెన్స్‌లో పిఒ లేనందున ఎపిఒకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కించు రూపుల య్య అనే వ్యక్తి కీళ్లవాపులు, విపరీతమైన జ్వరంతో బాధ పడుతున్నారని, ఇలా పది కుటుంబాలకు పైగా అనారోగ్యంతో ఉన్నారని తక్షణమే మెడికల్‌క్యాంప్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.


పిఒకు వినతిపత్రం ఇస్తున్న సిరిమల్లిరెడ్డి

బెస్ట్ ఇన్‌టెక్ అవార్డ్స్ 2025 విజేతల ప్రకటన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అమెజాన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే బెస్ట్‌ఇన్‌టెక్ అవార్డ్స్ 2025 విజేతల జాబితాను విడుదల చేశారు. నగరంలో ఓ హోటల్లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో అమెజాన్ ఇండియా వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ విభాగ డైరెక్టర్ జెబాఖాన్ మాట్లాడుతూ, ఈ గుర్తింపు ప్రక్రియ సమగ్రమైన మార్కెట్‌డేటా, భారతదేశంలో టెక్నాలజీ నేపథ్యంలో కష్టమర్ల ఫీడ్‌బ్యాక్ నుండి వచ్చిందని తెలిపారు. గుర్తింపును సాధించిన ఉత్పత్తులు వివిధ మార్కెట్ సూచికల ద్వారా నిరంతరంగా పనితీరును, వినియోగ దారు సంతృప్తి స్థాయిలను ప్రదర్శించాయన్నారు. వాస్తవమైన యూజర్ అనుభవాలు, ప్రాధాన్యతలను తెలియజేశాయన్నారు.

ఐటి అసోసియేషన్ ఆఫ్ ఎపి కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ: ఐటి అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 2025-27 వార్షిక సమావేశం ప్రస్తుత అధ్యక్షురాలు లక్ష్మీ ముక్కవల్లి ఆధ్వర్యంలో సోమవారం విశాఖలో జరిగింది. సమావేశంలో వచ్చే రెండేళ్లకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇంద్రజిత్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటి సంబంధిత కంపెనీలను ఆహ్వానిస్తూ అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు. అంతకుముందు సమావేశంలో ప్రస్తుత అధ్యక్షురాలు లక్ష్మీ ముక్కవల్లీ రెండేళ్లుగా నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

నూతన కార్యవర్గ సభ్యులు వీరే

ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఎపి నూతన అధ్యక్షునిగా ఇంద్రజిత్ అన్నే, కార్యవర్గ అధ్యక్షునిగా దాసరి కిషోర్, కార్యదర్శిగా శ్రీధర్ సరగడం, ట్రెజరర్‌గా అనుపమ ఎన్నికయ్యారు.

విద్యుత్ నగర్‌లో అన్నదానం

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: స్థానిక విద్యుత్‌నగర్‌లో సోమవారం బాలవినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రుల నేపథ్యంలో సోమవారం 2వేల మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ నరసింహమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా నిమజ్జనోత్సవం నిర్వహించాలని అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకూడదన్నారు. అనంతరం వినాయక లడ్డూ వేలం పాటలో దక్కించుకున్న చవాకుల శామ్యూల్, విరోధులు శ్రీను, హెచ్చం అప్పారావు దంపతులకు ఎస్ఐ లడ్డూలను అందజేశారు. కార్యక్రమంలో లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్‌అదాలత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాన్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయస్థానాల్లో ఈ నెల 13న జాతీయలోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్టు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్‌బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాలు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద కేసులు, తగాదాలు (విడాకులు మినహా), పారిశ్రామిక వివాదాలు,రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా 0891-2560414, 2575046, vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com మండల న్యాయసేవా సంఘాలు (భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించవచ్చని తెలిపారు.

విశాఖ పోర్టును సందర్శించిన నేపాల్ బృందం

ప్రజాశక్తి- ఎంవిపికాలనీ: కోల్‌కతాలో నేపాల్ కాన్సుల్ జనరల్ ఝుక్కా ప్రసాద్‌ఆచార్య, ఉపకాన్సుల్ జనరల్ జనక్‌రాజ్‌భట్ట సోమవారం విశాఖపట్నం పోర్ట్ అథారిటీని సందర్శించారు. ఈ సందర్భంగా పోర్ట్ డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్‌కుమార్‌దూబే నేపాల్ బృందానికి ఆత్మీయ స్వాగతం పలికి, పోర్ట్ కార్యకలాపాలు, వివిధ వ్యూహాత్మక ప్రణాళికలను వివరించారు. పోర్ట్‌లోని మౌలిక వసతులు, కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం, ఆధునీకరణ వివరించారు. పెట్టుబడి అవకాశాలు దిగుమతి, ఎగుమతుల విస్తరణకు గురించి చర్చించారు.